నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 25 అక్టోబర్ 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు : 12
WEDNESDAY, OCTOBER 25, 2023 | | PAGES



రామవరం : రుద్రంపూర్ ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రావణ దహన ఘట్టం

## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- అనంతారంలో 50కుటుంబాలు పార్టీలో చేరిక



కరకగూడెం మండలం అనంతారంలో పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

-మధ్య పేజీలో..

## విజయోస్తు..

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వైభవంగా విజయదశమి వేడుకలు
- శమీ పూజ, రావణ దహనం కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యేలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు
- దసరా సంబురాల్లో మునిగితేలిన ప్రజలు

-మధ్య పేజీలో..



కొత్తగూడెం టౌన్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

విజయదశమి వేడుకలను ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. దుష్ట శక్తులపై జగజ్జనని సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇళ్ల ముంగిళ్లను పూలమాలలు, మామిడి తోరణాలు, రంగురంగుల ముగ్గులతో అలంకరించిన మహిళలు కుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. హోమాలు, కుంకుమ పూజల్లో పాల్గొని భక్తిభావంతో అమ్మవారిని కొలిచారు. సాయంత్రం తమ తమ ప్రాంతాల్లో శమీ, దుర్గాదేవి పూజల్లో పాల్గొనడంతోపాటు పాలపిట్ట దర్శనం చేసుకున్నారు. రావణ దహనం కార్యక్రమాన్ని వేలాదిగా తరలివచ్చి తిలకించారు. ఖమ్మంలో స్తంభాద్రి సమితి ఆధ్వర్యంలో రావణాసుర దహనం, జమ్మి చెట్టు, దుర్గాదేవి పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు, బానోతు హరిప్రియానాయక్, భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు, వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ తమ తమ నియోజకవర్గాల్లో పూజలు, హోమాల్లో పాల్గొన్నారు.

–భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ)





- పార్టీ విజయానికి అభ్యర్థులతోపాటు శ్రమిస్తున్న ఇన్‌చార్జులు
- నియోజకవర్గాల్లో సమన్వయంతో ముందుకెళ్తున్న ప్రత్యేక కమిటీల బాధ్యులు
- ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌లో ఇంకా కొలిక్కిరాని అభ్యర్థుల జాబితా
- ఆశావహులకు మద్దతుగా ప్రచారం చేయలేమంటున్న సీనియర్లు
- కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారయ్యేలోపే బీఆర్ఎస్ ఫస్ట్ రౌండ్ ప్రచారం పూర్తి

-మధ్య పేజీలో..

## అన్నింటా ఫస్టే

### పకడ్బందీ ప్రణాళికతో ఎన్నికల ప్రచారంలో అగ్రభాగాన బీఆర్ఎస్



కారు.. ప్రచార జోరు సాగిస్తోంది. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ పదికి పది స్థానాలు దక్కించుకునేందుకు వ్యూహంతో ముందుకెళ్తోంది. సీఎం కేసీఆర్ పది నియోజకవర్గాలకు ఒకేసారి అభ్యర్థులను ప్రకటించడంతో వారంతా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో చేర్చిన అంశాలను ఇంటింటికీ తిరిగి వివరిస్తున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జులు సైతం అభ్యర్థులతో కలిసి ప్రచార పర్వాన్ని ఉరకలెత్తిస్తున్నారు. అభ్యర్థులు ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొంటూ విస్తృత ప్రచారం చేస్తుండగా.. వారి కుటుంబ సభ్యులు కూడా తమదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రత్యర్థి రాజకీయ నాయకుల మాటలకు దీటుగా సమాధానం చెబుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఎంత జరిగిందో చూపిస్తామంటూ సవాళ్లు విసురుతున్నారు.

- ఖమ్మం, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

8

### బీఆర్ఎస్‌ను ఆదరించండి...

## నన్ను ఆశీర్వదించండి

- గడపగడపకూ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మెచ్చా
- అడుగడుగునా హారతులిస్తూ స్వాగతం పలికిన మహిళలు
- మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓటు అభ్యర్థించిన మెచ్చా



మ్యానిఫెస్టోను ఓటర్లకు అందించి తనను గెలిపించాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా

## అడుగడుగునా అపూర్వ స్వాగతం

- పండుగపూట ప్రచార వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే హరిప్రియ
- ప్రభుత్వం చేసిన అభివృద్ధి, నూతన మ్యానిఫెస్టోతో ముందుకు..

-మధ్య పేజీలో..



ప్రచారంలో మాట్లాడుతున్న హరిప్రియానాయక్